Regd. No. H. NL. 18.
50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
విడిప్రతి 50 పైసలు
శుక్రవారం 16-5-1980

Grams : XEROX
జెరాక్సు (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 20

బాలాజీ హోమియో
స్టోర్సు
15/61 బృందావనం-నెల్లూరు
(బృందావనం హోటల్ వెనుక)
మా
హోమియో మెడికల్ స్టోర్సులో
అన్నిరకములైన హోమియో
మందులు, టానిక్కులు,
ఆయింటుమెంటులు మొదలగునవి
కొనవచ్చును.

# కౌన్సిల్ ఎన్నికలు-
# కొందరు మంత్రులకు అభ్యర్థిత్వావకాశం లేదా?



వీరు ఖాయం!

28 మంది ఎం. ఎల్. సి. ల పదవీ కాలం జూన్ 30 తేదీతో ముగుస్తుంది. అంటే ఈలోగా ఆ స్థానాలకు యెన్నిక జరగవలసివుంటుందన్నమాట. ఇప్పుడు రాజధానిలో వినబడుతున్న రాజకీయ కబుర్లలో ఇది విశేషమైంది.

ఖాళీ అవుతున్న 28 స్థానాల్లో 10 అసెంబ్లీ నుండి, 9 స్థానిక సంస్థల నుండి, 4 గవర్నరు నామినేషన్ద్వారా భర్తీ కావలసివుంది. పంచాయతీ ఎన్నికలు జరగలేదు కాబట్టి వాటినుండి కౌన్సిల్కు ఎన్నిక జరిగే ప్రసక్తిలేదు. పోతే తక్కిన 14 మాత్రం భర్తీ కావలసివుంది.

జూన్ 30 తేదీతో పదవీకాలం ముగిసే వారిలో నలుగురు మంత్రులున్నారు - కె. రోశయ్య, శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి, బి. రామదేవ్, జి. శ్రీరాములునాయుడు. శ్రీమతి రోడామిస్త్రీ పదవీకాలంకూడా అయిపోతుందికాని, ఆమె రాజ్యసభకు ఎన్నికై, మంత్రిత్వానికి కూడా రాజీనామా చేసింది. అట్లనే నలుగురు మాజీమంత్రులున్నారు-వీరమాచనేని వెంకటనారాయణ, వానిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి, వి. పురుషోత్తమరెడ్డి.

వీరుకాక కౌన్సిల్ చేర్మెన్ శ్రీ ముబారిషా పదవీకాలంకూడా ఇప్పుడే ముగుస్తుంది.

పదవీకాలం ముగుస్తున్న మిగిలినవారు వీరు: కమ్మిలి అప్పారావు, మీర్ అక్బర్ అలినాసిరి, వై. ఆదినారాయణరెడ్డి, కొండ్రు సుబ్బారావు; అబ్దుల్ రహమాన్ ఖాన్, ప్రగడకోటయ్య, అమర్సింగ్ రాథోర్. చివరి ముగ్గురు నామినేటెడ్ సభ్యులు. వీరిలో ఐదుగురుతప్ప (అప్పారావు, నాసిరి, సదాలక్ష్మి, సుబ్బారావు, కోటయ్య) తక్కిన అందరూ ఇం. కాం. కు చెందినవారు.

ఎన్నిక జరగాల్సిన 10 స్థానాలు, నామినేషన్ ద్వారా భర్తీకావలసిన 4 స్థానాల అభ్యర్థిత్వం విషయంలో ఊహాగానాలు

—కొరకు 7వ పేజీలో



వీరి సంగతి?

శ్రీ అన్నపూర్ణ
విద్యార్థి వసతి గృహము
4/334, విజయగోపాలపురం,
నెల్లూరు - 2
ఫోన్ : 496

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు
చదువుకొను పేదవిద్యార్థులకు
ఉచిత శాఖాహార భోజన వసతిగల
హాస్టలు ఏర్పాటు చేయడమైనది.

ప్రవేశమునకు విద్యార్థులు పూర్వపరీక్షలలో 75% మార్కులకు తక్కువ లేకుండా పొందియుండవలెను. భారతీయ సంస్కృతిలో నొసగు శిక్షణా నీతిబోధనలకు లోబడి విద్యార్థులు నడచుకొనవలెను.

ప్రవేశమునకు దరఖాస్తు ఫారములను పై అడ్రసు నుండి ఈ దినము నుండి పొందవచ్చును. మే నెలాఖరులోగా ఫారములు ఆఫీసుకు చేరవలెను. హాస్టలు నిబంధనలకు లోబడని విద్యార్థులను నోటీసు లేకనే బహిష్కరించుటకు హాస్టలు వారికి పూర్తి అధికారము గలదు.

పూజ్య స్వామిజీ,
శ్రీ అన్నపూర్ణా విద్యార్థి వసతి గృహము,
నెల్లూరు - 2

# పెళ్లకూరు స్పెషల్!

పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు ఏది చేసినా స్పెషల్గానే వుంటుంది! అందువల్లనే గత శుక్రవారం (8 తేదీ) ఒక స్పెషల్ బస్సును, 200 మంది అనుచరులతో, రాజకీయ రాయబారంగా నడపగలిగారు.

రెండువందల మంది నెల్లూరునుండి స్పెషల్బస్సులో బయలుదేరారట. వరంగల్లుకుపోయి విదేశాంగ మంత్రి పి. వి. నరసింహారావును కలసుకొని పెళ్ళకూరు జనరంజకతను ప్రదర్శించి, ఆయన



మాటను తమమాటగా నివేదించి రావడానికి, అంతే పెళ్ళకూరుకు మం

—కొరకు 8వ పేజీలో

M.B.B.S.
(Entrance)
&
B.E.
(Entrance)

Classes from
26-5-80

Reserve your seat for
Ist Batch

RAJU TUTORIALS
Head Office : Near V.R.College NELLORE
Branch : Opp. Fish Market NELLORE
Phone .1843

# సుప్రీంకోర్టు తీర్పు

రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకులేదని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది. అంటే, 1976 నాటి 42వ రాజ్యాంగ సవరణ చెల్లనేరదని నిర్ణయించిందన్నమాట.

42వ రాజ్యాంగ సవరణ చాలా వివాదాస్పదమైంది: విమర్శలకు గురైంది. ఆ సవరణవల్ల పార్లమెంటుకు అవధులులేని అధికారాలు సంక్రమిస్తాయి. అంతేకాదు; ఆ అధికారాలను ఎదిరించే హక్కు, సవాలుచేసే అవకాశం ఎవరికీలేదు. ఆ సవరణ ప్రకారం రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సైతం సవరించే హక్కు పార్లమెంటుకు వుంటుంది. అటువంటి సవరణలను ఎవరుగాని, ఏ న్యాయస్థానంలోగాని ప్రశ్నించడానికి వీలుండదు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను అమలుచేయడంలో పార్లమెంటు ఏ శాసనం చేసినా, అది ప్రాథమిక హక్కులకు భంగకరమనే కారణంతో కొట్టివేయడానికి వీలులేదు.

పార్లమెంటుకు యింతటి తిరుగులేని అధికారం కట్టబెట్టిన 42 వ సవరణ వివాదగ్రస్తంకావడం ఆశ్చర్యం కాదు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశధోరణిని వహిస్తుందని పలువురు భావించడానికి, విమర్శించడానికి ఈ సవరణ ఒకప్రధాన కారణమైంది. ఐతే ఇందులోని కొన్ని సవరణలను జనతా ప్రభుత్వం రద్దుచేయగల్గింది; కానీ అన్నిట్నీ మార్చలేకపోయింది. ఇప్పుడావని సుప్రీంకోర్టు తీర్పువల్ల జరిగింది. రాజ్యాంగాన్ని సవరించడంలో పార్లమెంటుకు అపరిమితమైన అధికారాలులేవని; కనుక ఆదేశిక సూత్రాలనమలు చెయ్యాలనే కారణంతో సైనా సరే, ప్రాథమికహక్కులకుగాని, రాజ్యాంగమౌలిక స్వరూపానికి గాని భంగం వాటిల్లకూడదని స్పష్టంగా పేర్కొన్నది.

రాజ్యాంగమౌలిక స్వరూపమన్నది వివిధాభిప్రాయాలకు దారితీసేవిషయం. పైగా, ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతిమంగాఅధికారంప్రజలదిగనుక,ప్రజాభిప్రాయానికిపార్లమెంటుప్రతినిధిగనుక, ప్రజాక్షేమంకోసం ఏ సవరణనైనాచేసే అధికారం పార్లమెంటుకు వుండాలని కొందరి వాదన. ప్రజాశ్రేయస్సును దృష్టిలో వుంచుకునిచేసే రాజ్యాంగ సవరణలను, అవి ప్రాథమిక హక్కులకు భంగకరమనే కారణంతో కొట్టివేస్తే, ఇక పార్లమెంటుచేయగలిగేదేమీ వుండదని; దేశంలో అభ్యుదయకరమైన మార్పులు చేయడానికదొక అవరోధంకాగలదని వారి అభిప్రాయం.

ఐతే అభ్యుదయకరమైన మార్పులు చెయ్యాలంటే అందుకు రాజ్యాంగం అవరోధం కాదని మరికొందరి వాదన. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం ప్రజలదే; అందులో విప్రతిపత్తిలేదు. ఐతే ఆ పేరుమీదుగా పార్లమెంటుకు అపరిమితాధికారం కట్టబెట్టడం సమంజసంకాదు. పార్లమెంటులు వస్తుంటాయి. పోతుంటాయి. ప్రతి ఐదేళ్ళకూ అధికారం మారుతుంటుంది. కానీ రాజ్యాంగ-మాత్రం శాశ్వతంగా వుంటుంది. కొన్నాళ్ళపాటు అధికారంలో వుండిపోయే పార్లమెంటు, రాజ్యాంగాన్ని త్రోసిరాజనే స్థితి రావడంకానీ రాజ్యాంగాన్ని సమూలంగా మార్పుచేయడంకానీ సబబుకాదు. అభ్యుదయకరమైన మార్పులు చేయడానికి ఇప్పటి రాజ్యాంగం ఏ విధంగానూ అవరోధంకాదు. ఈ రాజ్యాంగ పరిధిలోనే దేశాన్ని అభ్యుదయంవైపు నడిపించడానికి అనేక అవకాశాలున్నాయి. పార్లమెంటుకు చిత్తశుద్ధి వుండాలేగాని, అది అభ్యుదయం సాధించడానికి రాజ్యాంగం ఏనాడూ అడ్డురాగలదు. రాజ్యాంగమౌలిక స్వరూపం మార్చివేయడంద్వారా పార్లమెంటుకు అపరిమితాధికారాలివ్వడం నిరంకుశ ధోరణికి దారితీయడమే అవుతుంది. రాజ్యాంగం పరమపవిత్రమైందనిగానీ, దాన్ని మార్చడం మహాపాతకమనిగానీ భావించ నవసరం లేదు. ఐతే దాని విలువ, దానిస్థానం, దానిస్వరూపందానికుండాలి. దాన్ని పవిత్రంగా పూజించ నక్కరలేదుగానీ, పనికిమాలిందిగా భావించడం మాత్రం సబబుకాదు.

## జమీన్ రైతు

దేశంలో ఇటీవల కొంతకాలంగా జరుగుతున్న ఈ వివాదానికి సుప్రీంకోర్టు తీర్పు భరతవాక్యమైనదనుకోవచ్చు. కేంద్రప్రభుత్వంకూడా ఆ విధంగా భావించి, ఇకపై దీనిని పొడిగించకుండావుంటే మంచిది.

★

# ముస్లింనాయకులు దేశాలను అధోగతి పాల్జేస్తున్నారు!

అఫ్గన్ సమస్య గురించి శ్రీ చుండి జగన్నాథం (మే 2) వ్రాసిన నాలుగు మాటలూ చాలా స్ఫూర్తిదాయకంగా, సుందరగ్రాహ్యంగా వున్నాయి. ఇప్పటి ముస్లింనాయకులు దేశ ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలకు, ఇస్లాం మత సిద్ధాంతాలకు ముడిపెట్టి దేశాలను అధోగతిపాలు చేస్తున్నారు. ఈ మత మూఢత్వంతో దేశాలను ముందుకు నడిపించడంపోయి ఎన్నో తరాల వెనక్కు నెట్టివేస్తున్నారు.

ఇరాన్‌షా నియంతే, కాదనము. అయితే దేశాన్ని ఆధునికం చేయడానికి బాటలను రూపుమాపడానికి ఆయన కృషిచేశారు. ఆ ముస్లిం నాయకుడికి ఇప్పుడు పట్టిన దుర్గతి చూస్తూనేవున్నాము. ఒక్క ఇరానేకాదు, పాకిస్తాన్ అఫ్ఘనిస్తాన్ బంగ్లాదేశాది ముస్లిం దేశాలలో కూడా ఈ మత మూఢులే రాజ్యం చేస్తున్నారు; ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నారు.

దేశభక్తి, ప్రజాసేవలతో నాయకులై దేశాన్ని అభ్యుదయపథం వైపుకు నడిపించగల సత్తా, సామర్థ్యం ఇప్పటి ముస్లిం నాయకులకు లోపించాయి. అందువల్లనే వారు ప్రతి చిన్నవిషయానికీ, పెద్దవిషయానికీ మతాన్ని ముందుకు తెచ్చి, ముస్లిం సోదరులను మభ్యపెట్టి, అధికారం చలాయిస్తున్నారు.

మతం, మత నిబంధనలు, ఆచార సాంప్రదాయాలు ఆత్మశుద్ధికి, ఆధ్యాత్మిక జీవనానికి, మనశ్శాంతికి ఉపకరించాలేగాని ఇట్లా సంఘపురోభివృద్ధికి ఆటంకం కాకూడదు. ప్రజాసేవకు అవరోధం కాకూడదు.

ముస్లిందేశాలలో ప్రజలను ఇప్పటికీ అంధకారంలో వుంచుతున్నారు. చైతన్యరహితులను చేస్తున్నారు. ఈ విపరీత ధోరణివల్ల మొత్తం ముస్లిం మతమే ప్రపంచదృష్టిలో నవ్వులపాలవుతున్నది.

నెల్లూరు —రజాక్

## టి. వి. ఆర్.

వి. ఆర్. కాలేజ మేనేజరు శ్రీ టి. వి. రమణారెడ్డి గురించి మీరుచేసిన మాటకచేరి (మే 2) అభినందనీయం. ప్రశంసనీయమూ. టి. వి. ఆర్ నాకు చాల పాత స్నేహితుడు. ఆయన ఉదాత్త లక్షణాలు, ప్రజ్ఞా పాటవాలతో నాకు చిరపరిచయం. నేను నెల్లూరులో నాటకలు వేస్తున్న రోజుల్లో టి. వి. ఆర్. నుకూడా మా ట్రూపులో చేర్చుకోవాలని ఎంతో ప్రయత్నించాను. అయితే నా ప్రయత్నం

## మేము-మీరు

ఫలించలేదు. ఆయన గాయకుడు, గొప్ప నటుడు. నెల్లూరీయులకు ఇదొక పూడ్చుకోలేని నష్టమనిపిస్తున్నదిప్పుడు.


ఆయన కళలను వదలి ఇంకొక రకమైన వృత్తిని తన జీవన విధానంగా ఎన్నుకున్నారు అందుకు నేనేమీ తప్ప

—కొరవ 7 వ పేజీలో


ఫోను : 94 కోవూరు
293 నెల్లూరు

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

పశ్చిమ జర్మనీవారి సాంకేతిక పరిజ్ఞానంతోను, సహకారంతోను భారతదేశంలో తయారుచేయబడుచున్న



ఐషర్ డీజెల్ 24 H. P.

ఎయిర్‌కూల్డ్ ట్రాక్టర్‌లకు

ఒక్కసంవత్సరం ఉచితసర్వీస్, మాన్యుఫాక్చరింగ్ గ్యారంటీ.

--నెల్లూరు, కడప జిల్లాలకు మమ్ము డీలర్లుగా నియమించినారు—

—ప్రత్యేకతలు—

★ మన దేశంలో లభించు ఈ రకమైన ట్రాక్టర్లకంటె 6 నుండి 13 వేల వరకు ధరతక్కువ. ★ గంటకు $1\frac{1}{2}$ లీటర్ల డీజెల్ ఖర్చు. సంవత్సరాంతానికి 55 లీటర్ల ఇంజన్ ఆయిల్, 21 లీటర్ల గేర్‌బాక్స్ ఆయిల్, 3 లీటర్లు హైడ్రాలిక్ ఆయిల్ మాత్రమేఖర్చుఅగును. దీనికి ఇతర ట్రాక్టర్లకన్న తక్కువఖర్చన్నసంగతి ప్రతిరైతుకూతెలిసిందే.★ అతి తక్కువరిపేర్లు. ★ చిన్నచిన్న మలుపులుకూడా తిరిగేందుకు వీలు. ★ ఒక ఎకరా దున్నుటకు ఏ ఇతరట్రాక్టర్లకంటె ఖర్చుతక్కువ. ★ అన్నిస్పేరుపార్టులు రెడీగాలభించును.

షోరూం : యం. కె. ఎంటర్‌ప్రైజెస్

మునిసిపల్ బిల్డింగ్స్ - సుబేదార్ పేట - నెల్లూరు-1. ఫోన్ : 293 నెల్లూరు

# నెల్లూరు మోటార్స్

పాలిటెక్నిక్ ఎదురుగా - నెల్లూరు-5. ఫోన్ : 94 కోవూరు

# తుఫాన్ గృహ నిర్మాణం నత్తనడకన జరుగుతూంది!

నిన్న మొన్న జరిగినట్టుంది - ఇంకా ఆనాటి దృశ్యాలు పలకరిస్తూనే ఉన్నాయి; ఆ జ్ఞాపకాలు స్పష్టంగానే ఉన్నాయి; గుండె గాయాలింకా పచ్చిగానేవున్నాయి; అప్పుడే సంవత్సరం గడచిపోయింది. మే 12 తేది-ఒక్కసారి ఇక్కడాగి వెనక్కు తిరిగిచూస్తే, ఎంత విచారం, ఎంత విషాదం, ఎన్ని ఆక్రందనలు, ఎన్ని ఆర్తనాదాలు, ఎన్ని పగిలినగుండెలు, ఎన్ని కన్నీటికుండలు!

నిరుడు మే 12తేదీన తుఫానురూపంలో ప్రకృతి ప్రళయభీకరంగా విజృంభించి, జిల్లాను అతలాకుతలంచేసి పోయింది. ఈ జిల్లావాసులకదొక భయంకరదుస్స్వప్నం; ఎన్నటికీ చెరిగిపోని పేదకల. ఆఅనుభవానికి జిల్లా ఆ మూలాగ్రం విలవిలలాడింది. ఈ జిల్లా జనజీవితంమీద శాశ్వతముద్రలువేసి

> ఏడాదికి 200
> ఇళ్లు కట్టారు-
> మొత్తం కట్టేప్పటికి
> ఎన్ని యుగాలు
> పడుతుందో ?

ఆ ప్రళయబీభత్సపట్టం నిశ్శబ్దంగా చరిత్ర పుటల్లోకి జారుకుంది; చేదుగుర్తులు మిగిల్చిపోయింది.

జిల్లా ప్రజాజీవితంమీద అంతటి దాపు దెబ్బకొట్టిన తుఫాను నుంచి జిల్లా ఇప్పుడు చాలవరకు తేరుకున్నది. తుఫాను వెంపిన మర్నాటినుంచి ప్రారంభమైన సహాయకపునరావాసకార్యక్రమాలలో ఎన్ని అవకతవకలు, ఎన్ని అబందరలు, ఎంత అవినీతి చోటుచేసుకున్నా, మొత్తంమీద ప్రభుత్వం నిరాశ్రయులైన నిర్భాగ్యులను ఆదుకోవడంలో చైతన్యవంతంగా పని

—కొరవ 12వ పేజీలో

# రవీంద్రునివల్ల నూరేళ్ల సాహిత్యం ప్రభావితమైంది!

రవీంద్రజయంతి-8 తేది టౌనుహాల్లో: యువజన వక్తృత్వ సంఘమనే కొత్త సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. జిల్లాజడ్జి శ్రీ పి. వి. రంగారెడ్డి అధ్యక్షించారు.

బెజవాడ గోపాలరెడ్డిగారు రవీంద్రుని వ్యక్తిత్వ వైశిష్ట్యాన్నిగూర్చి ప్రసంగించారు. 1860 లో రవీంద్రుడు జన్మించాడు. ఆనాటినుంచి ఈనాటివరకు యీ నూరేళ్ళలో భారతీయ సాహిత్యంమీద రవీంద్రుని ప్రభావం ప్రగాఢంగావుంది; ఆయన విశ్వరూపం ప్రతి సాహిత్య ప్రక్రియమీదా ప్రతిఫలించింది.

1930 లో రవీంద్రుడు నోబెల్ బహుమానం స్వీకరించినతర్వాత యావత్ప్ర

## సభలు సమావేశాలు

పంచం ఆయనకు నివాళులర్పించింది; ఆయన్నొక సాంస్కృతిక రాయబారిగా ఆహ్వానించి, అపూర్వంగా గౌరవించింది ఏకవి తనజీవితంలో ఎరగనంతటి గొప్ప గౌర

—కొరవ 12వ పేజీలో

# జిల్లా వార్తలు

### నూళ్ళూరుపేట మానభంగయత్నం

నూళ్ళూరుపేట, కైస్తవ కాలనీలో జాతీయరహదారులకు చెందిన పి. ఎన్. జేసుదాసు అనే పోలీసు సబిన్స్పెక్టరు ఒక పదహారేండ్ల యువతిని మానభంగం చేయబోయాడట. జేసుదాసు ఆ అమ్మాయిని మంచినీళ్ళు అడిగాడట, అప్పుడు ఇంట్లో ఎవరూ లేరు. ఆ అమ్మాయి గ్లాసుతో నీళ్ళుతేగానే బలవంతంగా పట్టుకొని, చెరచబోయాడట. ఆ అమ్మాయి భయపడి గావుకేకలు పెట్టిందట. ఆ అరుపులు విని చుట్టుప్రక్కలవాళ్ళు పరుగెత్తుకవచ్చి, జేసుదాసును తరుముకున్నారట. అతను పారిపోయాడు. ఆ అమ్మాయి తండ్రి పోలీసు రిపోర్టు ఇవ్వడంతో, మొన్న 9 తేది జేసుదాసును నెల్లూరులో అరెస్టుచేసి కేసుపెట్టి వెంటనే సస్పెండు చేశారు.

మానభంగంనుంచి తప్పించుకొన్న ఆ యువతి, జేసుదాసు బంధువులేనట. ఆ అమ్మాయి తరచు ఇతని ఇంటికి వస్తుండేదట. అందువల్ల ఇది మానభంగ ప్రయత్నం కాదని, గిట్టని వారెవరో కావాలని రిపోర్టు చేయించారనికూడా కొందరంటున్నారు. నిజం దర్యాప్తులోకానీ తేలదు.

### వజ్జావారిపాళెం హత్య

గూడూరు తాలూకా వజ్జావారిపాళెంకు చెందిన మొదుబోయిన రమణయ్య (35) అనే గ్రామస్తుణ్ని ఎవరో హత్యచేసి చెరువుదగ్గర తుప్పల్లో పారేసిపోయారట; 8 తేది అతడి శవం బయటపడింది. రమణయ్యకు అన్నంబాకకుచెందిన ఒక స్త్రీతో అక్రమసంబంధంవుందట. ఆ కసితో ఈ హత్యచేసివుండవచ్చునని భావిస్తున్నారు.

### గూడూరుకు సీటికరువు తీరబోతూంది!

గూడూరులో మంచినీటి కొరతఅన్నదే లేకుండాచేయడానికి కమీషనరు కృషిచేస్తున్నారు. దాదాపు లక్షయాభై వేల రూపాయలతో ఒక పథకం సిద్ధమైంది. దీనిక్రింద బోరువెల్స్ వేయడం, మంచినీటి బావుల త్రవ్వడం వంటి కార్యక్రమాలు చేపడతారట, ఇప్పటికున్న మోటార్లు, పైపుం

—కొరవ 7వ పేజీలో


# బలహీన వర్గాలకు రక్షణ కల్పించండి వారికి సహాయపడండి

హరిజనులమీద, ఇతర బలహీన వర్గాలమీద దాడులు మన సమాజానికి అవమానకరం. ప్రగతి పథంలో మన పయనానికి ఈ దాడులు అడ్డు తగులుతాయి.



భారతీయ సంప్రదాయాన్ని నిలబెడదాం

# మనమంతా ఒకటే

DAVP/537

# శవ దహనంతో శోభకథ పూర్తికాలేదు!

మద్రాసు సినిమా స్టూడియోల కేంద్ర మైన కోడంబాకం, మద్రాసు పొలి మేరల్లోవున్న తన స్వగృహంలో ఇటీవల మరణించిన ప్రఖ్యాతనటి శోభ మరణం దేశమంతటా ప్రజలదృష్టిని ఆకర్షించింది. మద్రాసులో, ఆమె మృతికి అభిమానులు, ఆప్తబంధువులూ కంటనీరు పెట్టారు. పరి శ్రమలోని వయావుల కనుబొమలు ముడి పడ్డాయి. అంతకు రెండురోజులక్రితమే ఢిల్లీ వెళ్ళి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి చేతులమీదుగా 1979 జాతీయ ఉత్తమనటి బహుమతిని సగర్వంగా స్వీకరించివచ్చిన శోభ, మరణానికి ఆరగంటముందు, రిపే రయి యింటికిరానున్న టి. వి. సెట్



మొక్కతయ్యేట్లా అమర్చాకో పనిమనిషికి చెప్పిన శోభ, సీలింగుఫ్యానుకి చీర వేలాడదీసి దానిలో మెడకి ఉరిబిగించుకొని ఆత్మహత్య చేసుకొన్నదని తొలివార్తలు చెప్పాయి. ఈవార్త బయటికి పొక్కిన వెంటనే బాలూమహేంద్ర (ప్రఖ్యాత ఛాయా గ్రాహకుడు, శోభకి అంకుల్ అనదేవర్త) తనకి రక్షణ కావాలని పోలీసుల్నికోరి రెండులారీల పోలీస్ ఎస్కార్టుతో పోలీస్ స్టేషన్‌కి, ఆసుపత్రికి తిరిగాడు. "పసి" (ఆకలి) చిత్రంలో తన నటనకు జాతీయ ఉత్తమనటిగా అవార్డు అందుకున్న శోభ వయసు 22 సంవత్సరాలేనట. ఇదిరాస్తున్న నాటికి శోభ మృతిని గురించి ఆత్మహత్యా, హత్యాఅని పోలీసులుతేల్చి చెప్పలేదు. కాగా, శోభతరపువారు రాష్ట్రప తికి పెట్టుకున్న ప్రత్యేక అర్జీమూలంగా, సి.బి.ఐ వారు శోభకేసును పరిశోధించ నున్నట్టు తెలుస్తూంది. బాలూమహేంద్రకి శోభతల్లి శ్రీమతి ప్రేమతో అక్రమ సం బంధాయిందేవనీ; శోభ నాయిగై దేళ్ళ పాపగావున్నప్పటినుంచీ ఆయన వాళ్ల యింటికివచ్చి వెళ్ళడం జరుగుతుండేదనీ; శోభ పెద్దయ్యాక: ఒక బలహీన ముహూ ర్తాన జరిగిన తప్పిదాన్ని ఒప్పుగా మార్చా రనీ; తప్పనిసరి పరిస్థితుల్లో శోభ బాలూమహేంద్రంపెళ్ళి జరిగిందనీ ఊహా గానాలు వినవస్తున్నాయి. ఇది ఇట్లావుండగా శోభ అభిమానకోటిలోని 'హరి' అనే యువకుడు ఈశోకాన్ని భరించలేక అచ్చం శోభ మరణించినట్టే సీలింగ్‌ఫ్యానుకి చీరతో ఉరిపోసుకొని మరణించాడు. ఈ నెల 4వ తేదీన శోభ శవానికి అంత్య క్రియలు జరపడంతో ఆమెకథ పూర్తి కాలేదు. నిజానికి ఆమె కథ ప్రారంభ మైంది ఆమె మరణం తర్వాతనే.

**టీరం మస్తానరావు 'గయ్యాళి గంగమ్మ'**

కొంతకాలం నాటకాలు ప్రదర్శించినవారికి తరువాతరువాత సినిమాలలో పాత్రల్ని ప్రతిభావంతంగా ప్రదర్శించడం (పోషిం చడంకొరకు) చాలా తేలికవుతుందని ఒక అభిప్రాయంవుంది. ఇప్పుడు దర్శకుడిగా మస్తానరావు మాత్రం అలా ఆదనిక ఆంధ్ర నాటకరంగంనుంచి తెలుగుసినిమా రంగానికి వచ్చినవాడే. ఆదివిష్ణుగారి 'రాతి మనిషి'ని మస్తానరావు ప్రదర్శించి అందులోని ప్రధానపాత్రని పోషించిన తీరుచూసి మెచ్చి, ఎన్. భావనారాయణ గారు మస్తానరావుని మద్రాసుకు తీసుక

> మా మద్రాసు సినీవిలేఖరి
> 'పాదుషా'

వచ్చారు. ఇది జరిగి దశాబ్దమైంది. ఈ పదేళ్ళలో పడవలసిన పాట్లన్నీపడ్డారు మస్తాన్‌రావు. సహనం, జీవితంపట్ల వాస్త వికమైన దృక్పథమూ కలవాడుగనుక తట్టుకొని నిలబడి, బాపయ్య, రాఘవేంద్ర రావు వంటి హేమాహేమీలదగ్గర పనిచేసి వారి శిష్యుడుగా గుర్తించబడి, 1979లో తిరుపతి పిక్చర్స్ నిర్మాత విద్యాసాగర్ చొరవతో దర్శకుడై కృష్ణ, అభిమాను లను విపరీతంగా ఆకర్షించిన 'బుర్రిపాలెం బుల్లోడు' తీసి, పాటల చిత్రీకరణలో అసా ధారణమైన వేగాన్ని ప్రదర్శించాడని పేరు తెచ్చుకున్నాడు. మస్తాన్‌రావు దర్శకత్వం వహించిన రెండవచిత్రం 'గయ్యాళి గంగమ్మ' మే నెలలో విడుదలకాబో తుంది. ఇందులో సూర్యకాంతం, నాగ భూషణం, చంద్రమోహన్, రజనీశర్మ, లక్ష్మీకాంత్ మొదలైనవారు నటించారు. నిర్మాత బి విద్యాసాగర్ నిర్మించిన ఈ రంగులచిత్రంలో గంగమ్మగా సూర్య కాంతం నటన పరాకాష్ఠనందుకుందని చూసినవాళ్ళంటున్నారు. సృజనాత్మకశక్తి స్వతంత్ర ఆలోచనా విధానంవున్న ఏకొ మంది తెలుగుదర్శకులలో ఒకడుగా యీ చిత్రంలో పేరుతెచ్చుకున్న మస్తానరావు దర్శకత్వంలో 'గయ్యాళి గంగమ్మ' ఆకర్ష ణీయంగా, వినోదాత్మకంగా తయారైంది.

—తరువాయి 11వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

సి. హెచ్. మల్లికార్జునరావు, నెల్లూరు
ప్ర: శ్రీశ్రీ అడ్రసు తెల్పుతారా?
జ: శ్రీశ్రీ, 1, పాప్ బ్యాంక్ రోడ్, రాజా అన్నామలైపురం, మద్రాసు-28

మోహనసుధ, నెల్లూరు
ప్ర: సినీ రంగంలో కథా రచయితలు 'ఎమ్మెస్ బుల్'లు ఇద్దరున్నారా? లేక ఒక్కరేనా?
జ: ఒక్కరే.
ప్ర: మోహనబాబు, జయసుధ, జి ఆనంద్ (గాయకుడు) అడ్రసులు తెల్పుతారా?
జ: మోహన్‌బాబు, 12, భగీరథమ్మాళ్ స్ట్రీట్, మద్రాసు-17; జయసుధ, 12-బి, పార్థసారథిపురం, మద్రాసు-17; జి. ఆనంద్, 2, కార్నర్ స్ట్రీట్, కొయ్యాతోపు, కోడంబాకం, మద్రాసు-24.

యన్. మీనా, నిడిగుంటపాలెం
ప్ర: రజనీకాంత్ అడ్రసు తెల్పుతారా? ఆయనకు పెళ్ళి అయిందా? ఆయన అసలుపేరు ఏమిటి?
జ: రజనీకాంత్, 38, పుదుపేట గార్డెన్ స్ట్రీట్, రాయపేట, మద్రాసు-14. ఆయనకు పెళ్ళికాలేదు. అసలుపేరు శివాజీరావు

కె. సతీష్, నెల్లూరు
ప్ర: 'దేవుడు చేసినమనుషులు' తర్వాత కృష్ణ, ఎన్. టి. రామారావు కలిసి మళ్ళీ సినిమా రాకపోవడానికి గల కారణమేమి? ఏమైనా మనస్పర్థలు కలవా?

> **ప్రశ్నోత్తరావళి**
> మా మద్రాసు సినిమా విలేఖరిగా శ్రీ పాదుషాను నియమించాము. పాఠకులు ఇకనుంచి తమ ప్రశ్న లకు ఆయన పేరుమీద పంపాలి.
> —చిరునామా—
> పాదుషా
> 17, LAXMI COLONY
> T. NAGAR
> MADRAS-600 017

జ: ఏవో వుండేవుంటాయి.

యం. వి. కృష్ణారెడ్డి, గుండవోలు
ప్ర: హాస్యనటుడు పద్మనాభం సినిమాలో నటించకపోవటానికి కారణం ఏమిటి? అతనికి సినిమాలో నటించడం ఇష్టం లేకనా? ఎవరూ తీసుకోరనా?

—తరువాయి 11 పేజీలో




## సినిమా
(8వ పేజీ తరువాత)

### సరిపితోటలో శతదినోత్సవ వేడుకలు!

'ఊరందరిదీ ఒకదారైతే ఉలిపికట్టెది వేరొకదారి' అని మనకొక సామెతవుంది. స్వతంత్రంగా ఆలోచించేవాళ్ళు సాంప్రదాయానికి భిన్నంగావెళ్ళాలని ఆలోచించేవాళ్ళు వులిపికట్టెలేఅయితే నటుడు కృష్ణంరాజు వులిపికట్టేనని చెప్పాలి. హైదరాబాదు, విజయవాడవంటి నగరాలలో, ఎయిర్ కండిషన్ థియేటర్లలో, తమని చూడడానికి ఎగబడే అభిమానులమధ్య, మంత్రులు, వ్యాపారరంగపెద్దలూ చేసే గంభీరోపన్యాసాలమధ్య గందరగోళంగా జరగవలసిన శతదినోత్సవ సభని, విరాడంబరంగా, సామాన్యుడి ఇంట్లో జరిగేపెళ్ళిలా జరిపించే సాహసానికి ఒడికట్టారు. రాధాకృష్ణ మూవీస్‌వారు కృష్ణంరాజు సమర్పణలో నిర్మించిన 'శివమెత్తిన సత్యం' (దర్శకుడు వి. మధుసూదనరావు) నూరురోజులపండుగని యిటీవల మద్రాసు సమీపంలోవున్న ఎ. జి. ఎ. గార్డెన్స్‌లో అనబడే సరిపితోటలో జరిపారు నిర్మాతలు. దర్శకుడు. నిర్మాతలూ, చిత్రానికిపనిచేసిన సాంకేతిక నిపుణులు, కొందరు నటీనటులు వారివారి భార్యాపిల్లలతోసహా తరలివచ్చి వేడుకగా తోటంతా కలియతిరిగారు. ఆడవాళ్ళందరికీ చీరలుపెట్టారు నిర్మాతలు. కృష్ణంరాజు అందరికీ హుషారుచేస్తూ కేరింతలుకొడుతూ సరదాగాగడిపారు. యూనిట్ సభ్యుల కుటుంబాలతో ఇదొక కొత్తరకం శతదినోత్సవమే. ఇతర నిర్మాతలుకూడా ఈ నిరాడంబర విధానాన్ని అవలంబించి, చిత్రవిజయానికి కారణభూతులైన సాంకేతిక నిపుణులతో, ఇతర యూనిట్ సభ్యులతో విజయోత్సవాన్ని జరుపుకుంటారేమో వేచిచూడాలి.

### దారితప్పని దర్శకుడు!

సినిమా పేరు 'దారితప్పిన మనిషి'—వలపుతెలుపులో తీశారు. పాటలు చాలా బావున్నాయి. పాటల చిత్రీకరణకూడా బాగుంది. హీరో నరసింహరాజు ద్విపాత్రాభినయం ప్రశంసనీయంగావుంది. కొకరాలి, వంకాయల బాలాజీగానేకాదు కోటాయమత్తి లక్ష్మీకళ పాత్రోచితంగా నటించారు.

'దారితప్పినమనిషి' విడుదలయ్యాక యిటువంటి సమీక్షలు పత్రికలలో (అసలు మనకి సమీక్షలురాసే పత్రికలేవీ నిర్మాణాత్మకంగా, అటు సితారా, ఇటు జమీన్‌రైతు తప్పితే) రావచ్చును.

మద్రాసు తెలుగు సినిమారంగంలో బ్లైక్ నరసింహారావుగా ఉచ్చరిస్తేనే నలుగురికితెలుస్తున్న ఒక విద్యావంతుడైన యువకుడు స్వీయదర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'దారితప్పినమనిషి'. 'బ్లేక్ మూవీస్' అయన సంస్థపేరు. అంతర్జాతీయ చలనచిత్రాలని గురించి, తెలుగుసినిమాని గురించి జాతీయ నాటకరంగాన్ని గురించి శాస్త్రీయమైన అవగాహనతో పరిశ్రమలోకి ప్రవేశించి చిత్రనిర్మాణానికి ఉపక్రమించిన నరసింహారావు అనేకమైన సమస్యలను ఎదుర్కొనవలసివచ్చింది; రాజీపడవలసివచ్చింది; ఆత్మసంఘర్షణకు లోను కావలసి వచ్చింది. ఇటీవల ఆయనను కలిసినప్పుడు, ప్రతి కళాకారుడికీజీవితంలోనూ వున్నట్టే లౌకికపరిస్థితులూ, కళాకారుడి అంతరంగికమైన ఆలోచనలకూ మధ్య సంఘర్షణం జరిగిన ఘట్టాలు తన అనుభవాలనుంచి ఉదహరించారు నరసింహారావు.

దాసరిలోనుంచే విప్లవభావ్ది రాజుకొంటుంది రావుగారూ! కావీంది, మీరుగెలవక పోరు ఈ యుద్ధంలో! తెలుగుసినిమాలలో యిప్పుడు 'శంకరాభరణం', 'మాభూమి' విజయవంతంగా ప్రదర్శింపబడుతున్నాయి. పెద్రివ్యాప్ప్రులు లేకపోయినా తెలుగుప్రేక్షకుల సినిమాలు చూస్తారని నిరూపిస్తున్నాయి. అయితే అలా పూర్తిపార్యలా చిత్రం, లేకపోతే ఇటుపూర్తిగా ప్రయోగాత్మక చిత్రం అనే దోరణిలోనుంచి ఒక కొత్తజాజీ సృష్టించవలసిన అవసరం ఎంతైనావుంది. ఈ దృష్టితో చూసినప్పుడు మీరు దారితప్పలేదు వుడ్ విష్ యూ ఆల్ ది బెస్ట్!

### ప్రశ్నోత్తరావళి
(8వ పేజీ తరువాత)


జ: ఎవరూ తీసుకోక పోవడమే.

పి. గిరిధర్ — నెల్లూరు
ప్ర: చిరంజీవి, కమలహాసన్ అడ్రసులు తెల్పండి.
జ: చిరంజీవి 22, పీకల్‌ప్రయ్యర్ స్ట్రీట్ మంగంబాకం, మద్రాసు-34. కమలహాసన్ 38, ఎల్డామ్స్‌రోడ్, తేనాంపేట, మద్రాసు-18

ప్ర: కె. విశ్వనాథ్, దాసరి నారాయణరావు, బాలచందర్ మొదట దర్శకత్వం వహించిన సినిమాలు ఏవి?
జ: ఆత్మగౌరవం, (కె. విశ్వనాథ్) తాతా-మనవడు (దాసరి నారాయణరావు), అంతులేనికథ (బాలచందర్).

బి. శ్రీమన్నారాయణ — ఆత్మకూరు
ప్ర: 'రాధా మైడార్లింగ్'లో చిరంజీవి ప్రక్కన నటిస్తున్న నటీమణి పేరేమి?
జ: విజయకళ.

సి. జగన్మోహన్ — నెల్లూరు
ప్ర: నిర్మాతలకు మా కృష్ణగారు 'కల్పవృక్షం' మీరేమంటారు?
జ: కాదనడానికి నేనెవర్ని? ★

## ఫ్రిల్డ్ రూపంలో లభించే ఒకే ఒక మిశ్రమ ఎరువు

ఫ్రిల్డ్ 20:20+

మనదేశంలో మొట్టమొదటిసారిగా మిశ్రమ ఎరువును ఫ్రిల్డ్ రూపంలో తయారుచేసి రైతులకు అందచేస్తున్నారు. అదే రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (భారత ప్రభుత్వయాజమాన్యసంస్థ) తయారుచేస్తున్న సుఫల 20:20:0 మిశ్రమ ఎరువు. ఈ ఎరువు వల్ల ఎన్నో లాభాలున్నందువలన ఇది పేరు ఎంతో పేరు సంపాదించింది.

— ఫ్రిల్డ్ రూపంలో ఉన్నందువలన అవసరమైన పరిమాణంలో నత్రజని, ఫాస్ఫరసు ఇందులో వున్నాయి. భూసారాన్ని ఎక్కువ చేసేటందుకు ఉపయోగపడే కాల్షియం, మెగ్నీషియం, సల్ఫరు కూడా తగుపాళ్ళలో వున్నాయి.

— సుఫల 20:20:0 ఏ పొలంలోనైనా వేయవచ్చు. ఏ పంటకైనా వాడవచ్చు- వరి, పసుపు, పొగాకు, జొన్న. మిరప, పళ్ళు, కూరగాయలు తదితర వాణిజ్య పంటలు ఏవయినా సరే.

— ఈ ఎరువులలో కల్తీజరుగుతుందనే భయం అక్కరలేదు. ఎందువలననగా ఫ్రిల్డ్ రూపంలో మరే ఎరువు తయారు కావడంలేదు. ఈ ఫ్రిల్స్ బూడిదరంగులో వుంటాయి.

— పంట పెరిగినంతకాలం అవసరమయ్యే పోషక పదార్థాలను ఈఎరువు ఇస్తుంది.

— గాలిలోని తేమను పీల్చుకొని గడ్డ కట్టుకుపోయి ముద్దగా తయారు కావడానికిగాని వీలులేకుండా ప్రతి ఫ్రిల్‌కి ఒక రకమైన పూతపూయబడుచున్నది.

ఆరోగ్యప్రదమైన పంటకు కావలసిన పదార్థాలన్నీ ఇందులో ఇమిడి వున్నాయి.

పొటాష్ అవసరమయ్యే పంటలకు సరిపోయే సుఫల 15 : 15 : 15 పంటకు కావలసినంత నత్రజనిని అందించే ఉజ్వల యూరియాను కూడా రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ తయారు చేస్తోంది. ఆర్. సి. ఎఫ్. భూసార పరీక్షలను కూడా చేస్తుంది.

వ్యవసాయ రంగానికి ఆర్. సి. ఎఫ్. ఇతోధికంగా సేవచేస్తూ రైతులు పుష్కలమైన పంటలను ప్రతిసారి పండించడానికి దోహదం చేస్తోంది.




సిరి సంపదలకు నెలవు సుఫల ఎరువు

RCF రాష్ట్రీయ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.
(కేంద్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)
హైదరాబాద్ 500004

